సాక్షి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు

శుక్రవారం । 15 । డిసెంబర్ । 2023



సోమశిలలో 36.21 టీఎంసీలు

సోమశిల: సోమశిల జలాశయంలో గురువారం సాయంత్రానికి 36.21 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి 1232 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది.



బంగారం ధరలు

24 క్యారెట్లు (10 గ్రాములు)	64,400
22 క్యారెట్ల ఆర్నమెంట్ (గ్రా)	రూ.5,783
మూడు శాతం జీఎస్టీతో	రూ.5,956
సవర (8 గ్రాములు)	రూ.47,648

గరిష్టం/కనిష్టం 29.1 /22.8

వాతావరణం

గాలిలో తేమ 80 శాతంగా గురువారం నమోదైంది. జిల్లాలో చలిగాలులు శుక్రవారం వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

కృష్ణపట్నం పోర్టుకు అవార్డు



అవార్డును అందుకుంటున్న జ్యోతి

ముత్తుకూరు: మండలంలోని అదానీ కృష్ణపట్నం పోర్టుకు 23వ గ్రీన్ టెక్ ఎన్విరాన్‌మెంట్ అవార్డు లభించింది. జమ్మూలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును పోర్టు ఎన్విరాన్‌మెంట్ హెడ్ జ్యోతికి జ్యూరీ సభ్యులు అందజేశారని పోర్టు సీఈఓ జీజే రావు తెలిపారు. పోర్టులో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, మొక్కల పెంపకం – సంరక్షణ, పరిశుభ్రత తదితర అంశాల్లో చేస్తున్న కృషి, చేపడుతున్న చర్యలకు గానూ ఈ అవార్డు లభించిందన్నారు. దీనికి కృషి చేసిన ఉద్యోగులు, కార్మికులను అభినందించారు.

ఇంధన పొదుపు ఎంతో అవసరం



ఇంధన పొదుపుపై అవగాహన ర్యాలీ

కోవూరు: ఇంధన పొదుపు ఎంతో అవసరమని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ విజయ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకొని కోవూరులోని ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన మాట్లాడారు. తక్కువ విద్యుత్‌ను వినియోగించే బల్బులు, ఫ్యాన్లు, ఏసీలను ఉపయోగించాలని కోరారు. వ్యవసాయ రంగంలో సైతం ఐఎస్ఐ మార్కు కలిగిన మోటార్లను వాడాలని సూచించారు. ట్రాన్స్‌కో డీఈలు సతీష్‌బాబు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో పలువురికి చోటు

నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అనుబంధ విభాగ కమిటీల్లో జిల్లాకు చెందిన పలువుర్ని నియమించారు. బీసీ సెల్ రాష్ట్ర కమిటీలో జనరల్ సెక్రటరీలుగా కొమారి రాజు, చండి హరిబాబు, జాయింట్ సెక్రటరీగా కనుపూరి జగదీష్, క్రిస్టియన్ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీగా రోశయ్య, యాకోబు, మైనార్టీ సెల్ కమిటీ ఉపాధ్యక్షుడిగా హంజా హుస్సేనీ, అధికార ప్రతినిధిగా నిజాముద్దీన్‌ను నియమించారు. జాయింట్ సెక్రటరీగా షాహుల్ హమీద్, రైతు విభాగ కమిటీ జోనల్ – 6 ఇన్‌చార్జిగా మావులూరి శ్రీనివాసులురెడ్డి, వాణిజ్య విభాగ కమిటీ జోనల్ – 6 ఇన్‌చార్జిగా సతీష్, సెక్రటరీగా గుర్రం సింగయ్య, జాయింట్ సెక్రటరీగా నల్లూరు వెంకటరమేష్, వీవర్స్ విభాగంలో జోనల్ – 6 ఇన్‌చార్జిగా చంద్రశేఖర్, సెక్రటరీగా అశోక్ నియమితులయ్యారు.

జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న లవన్న

నెల్లూరు (దర్గామిట్ట): నగరంలోని కలెక్టరేట్లో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని డీఆర్వో లవన్న ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 2014 నుంచి జరిగిన నిర్మాణాలకు సంబంధించిన ప్లాన్ అప్రూవల్ వివరాలను వారంలోపు నెల్లూరు ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో అందజేయాలని ఆదేశించారు. కార్మిక శాఖ వారు అన్ని శాఖలను సమన్వయం చేసుకొని సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి డేటాబేస్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉప కార్మిక కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ - 2పై 17న అవగాహన సదస్సు

నెల్లూరు(బారకాసు): గ్రూప్ – 2 పరీక్షపై అవగాహన సదస్సు, ఉచిత గ్రాండ్ టెస్ట్‌ను జిల్లా ఉపాధి కార్యాలయం, మోడల్ కెరీర్ సెంటర్, సింహపురి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించనున్నామని జిల్లా ఉపాధి అధికారి రామాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలోని సింహపురి స్టడీ సర్కిల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, అత్యధిక మార్కులు సాధించిన వారికి బహుమతులను అందజేయనున్నామన్నారు. వివరాలకు 9059464367 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఆడుదాం.. హుషారుగా

అతి పెద్ద క్రీడా సంబరం ఆడుదాం.. ఆంధ్రాను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. దాదాపు 50 రోజుల పాటు నిర్వహించనున్న క్రీడా వేడుకకు ఊరూవాడ ముస్తాబవుతున్నాయి. పోటీలను ప్రణాళికబద్ధంగా నిర్వహించేందుకు క్రీడా మైదానాలను సిద్ధం చేస్తున్నారు.

ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం.. ఆంధ్రా'
- సిద్ధంగా మైదానాలు
- అందుబాటులో క్రీడా సామగ్రి
- సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు 50 రోజుల పాటు నిర్వహణ





ఉదయగిరి: ప్రతిభ ఉండి.. సరైన ప్రోత్సాహం లేక ఎంతో మంది క్రీడల్లో ముందడుగు వేయలేకపోతున్నారు. ఈ క్రమంలో వీరిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో ఆడుదాం.. ఆంధ్రా పేరుతో క్రీడా పోటీలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనుంది. ఈ నెల 26న ప్రారంభంకానున్న పోటీలు 50 రోజుల పాటు జరగనున్నాయి.

1.75 లక్షల మంది నమోదు

ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు గానూ జిల్లా వ్యాప్తంగా 1.75 లక్షల మంది తమ పేర్లను ఇప్పటి వరకు నమోదు చేసుకున్నారు. సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, క్రికెట్ పోటీలను నిర్వహించనున్నారు.



క్రీడా సామగ్రి అందజేత

నిర్వహణ ఇలా..

➡ జిల్లా వ్యాప్తంగా 674 సచివాలయాల పరిధిలో స్త్రీ, పురుషులను వేర్వేరు జట్లుగా విభజించి పోటీలను నిర్వహించనున్నారు.

➡ వాలీబాల్ జట్టులో 12, ఖోఖో జట్టులో 15, క్రికెట్ జట్టులో 16, బ్యాడ్మింటన్‌లో ఇద్దరు చొప్పున క్రీడాకారులు ఉండేలా ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది.

➡ పోటీల్లో గ్రామ స్థాయి ప్రజలను భాగస్వామ్యం చేసేందుకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. నిబంధనల మేరకు కనిష్ట వయస్సు 15 ఏళ్లు కాగా.. గరిష్టంగా ఎంతైనా ఉండొచ్చు.

➡ పేర్లు నమోదు చేసుకున్న వారిని జట్లుగా విభజించి.. వారికి ఏ పోటీలను ఎప్పుడు నిర్వహించేది.. తేదీ.. సమయాన్ని తెలియజేసే రసీదులను అందిస్తున్నారు.

నగదు ప్రోత్సాహకాలు

➡ నియోజకవర్గ స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.20 వేలు, రూ.పది వేలను అందజేయనున్నారు.

➡ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.లక్ష, రూ.50 వేలను ఇవ్వనున్నారు.

➡ రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.ఐదు లక్షలు, రూ.మూడు లక్షలను అందజేయనున్నారు.

➡ జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయులు, పీడీలు, ఈఓపీఆర్డీలు, పీఈటీలను పరిశీలన నిమిత్తం నియమించారు.

26కు వాయిదా

నెల్లూరు (దర్గామిట్ట): తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్ట అంచనా కార్యక్రమం జరుగుతున్న తరుణంలో ఆడుదాం.. ఆంధ్రా క్రీడా పోటీలను ఈ నెల 26కు వాయిదా వేశారని కలెక్టర్ తెలిపారు. వాస్తవానికి కార్యక్రమం శుక్రవారం ప్రారంభం కావాల్సి ఉందని, అయితే అధికారుల అభ్యర్థన మేరకు వాయిదా వేశారని చెప్పారు.

హర్షణీయం



గ్రామీణ ప్రాంత ప్రజలను క్రీడల్లో ప్రోత్సహించాలని సీఎం తీసుకున్న నిర్ణయం హర్షణీయం. బ్యాడ్మింటన్‌లో పాల్గొనేందుకు పేరు నమోదు చేసుకున్నా. గరిష్ట వయస్సు లేకపోవడంతో ఆట ఆడే అవకాశం లభించింది. క్రీడాకారులకు ప్రోత్సాహం బాగుంది.

– బొర్రా మాల్యాద్రిరెడ్డి, జిర్రావారిపాళెం, కలిగిరి మండలం

సిద్ధం చేస్తున్నాం



ఆడుదాం.. ఆంధ్రా పోటీలకు సర్వం సిద్ధం చేస్తున్నాం. సచివాలయ, మండల స్థాయిలో పోటీలను నిర్వహించనున్నాం. పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. సచివాలయాలకు క్రీడా సామగ్రి చేరింది.

– మురళి, పీడీ, కలిగిరి మండల కోఆర్డినేటర్

క్రీడా నైపుణ్యాన్ని పెంచేందుకే..



యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఆడుదాం.. ఆంధ్రా పేరిట క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. పోటీల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. క్రీడా సామగ్రిని సచివాలయాలకు పంపాం. మైదానాలను అనువుగా తీర్చిదిద్దాం. పేర్లు నమోదు చేసుకున్న వారు పోటీల్లో పాల్గొనేలా అవగాహన కల్పిస్తున్నాం.

– హరినారాయణన్, కలెక్టర్

ఆదాయ పెంపునకు చర్యలు



మాట్లాడుతున్న అశోక్‌కుమార్

నెల్లూరు(పొగతోట): ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలు, స్వయం సహాయక గ్రూపు మహిళల ఆదాయం పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని రూరల్ డెవలప్‌మెంట్ ప్లాంటేషన్ జాయింట్ కమిషనర్ డాక్టర్ అశోక్‌కుమార్ ఆదేశించారు. నగరంలోని డీఆర్డీఏ సమావేశ మందిరంలో డ్వామా ఏపీడీలు, ఏపీఓలు, డీఆర్డీఏ డీపీఎంలు, ఏసీలు, ఏపీఎంలతో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పనులు, డీఆర్డీఏ ద్వారా బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి రుణాలు తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు. వీరి ఆదాయాన్ని పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధి కూలీలుగా ఉన్న అనేక మంది మహిళలు పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా ఉన్నారని, వీరి జీవనోపాధిని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పొదుపు ద్వారా మహిళలకు పశువులు, మేకలను మంజూరు చేస్తే.. ఉపాధి హామీ ద్వారా వారికి షెడ్లు నిర్మించాలన్నారు. సభ్యులకు భూములుంటే వాటిలో హార్టికల్చర్‌కు సంబంధించిన మొక్కలను పెంచేలా చూడాలని సూచించారు. ఈ అంశంలో సమన్వయంతో పనిచేయాలని కోరారు. డ్వామా పీడీ వెంకట్రావ్, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసరావు, డీఆర్డీఏ అడిషనల్ పీడీ రాజు తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులను ఆదుకుంటాం

- జాతీయ ప్రకృతి విపత్తుల సంస్థ ఈడీ రాజేంద్ర రత్నూ
- నష్టాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన
- రైతులతో ముఖాముఖి



ఇనమడుగులో అరటి రైతుతో మాట్లాడుతున్న కేంద్ర బృంద సభ్యులు

నెల్లూరు(దర్గామిట్ట): మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో జిల్లాలో నష్టపోయిన రైతులు, ప్రజలను ఆదుకుంటామని జాతీయ ప్రకృతి విపత్తుల సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేంద్ర రత్నూ పేర్కొన్నారు. తుఫాన్ నష్ట అంచనాలపై కోవూరు, సర్వేపల్లి, నెల్లూరు రూరల్ నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో కేంద్ర బృంద సభ్యులు రాజేంద్ర రత్నూ, విక్రమ్‌సింగ్ గురువారం పర్యటించారు. అనంతరం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. అధికారులు వారి శాఖలకు సంబంధించి జరిగిన నష్టాన్ని వివరించారు. ఈ సందర్భంగా విలేకరులతో రాజేంద్ర రత్నూ మాట్లాడారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించాయని, తుఫాన్ ప్రభావంతో జరిగిన నష్టాన్ని అంచనా వేసి.. రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన నివేదికలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి అందజేయనున్నామని చెప్పారు. వ్యవసాయ, ఉద్యాన పంటలు, మత్స్య, పాడి పరిశ్రమ, విద్యుత్, హౌసింగ్ శాఖలకు నష్టం వాటిల్లిందని, నష్టపోయిన ప్రతి ఒక్కర్నీ ఆదుకునేలా నివేదికను రూపొందిస్తామని వెల్లడించారు.

పంట నష్టంపై పరిశీలన

కోవూరు నియోజకవర్గంలోని ఇనమడుగు, లేగుంటపాడు, చెర్లోపాళెం, పల్లిపాడు, జగదేవిపేట, కొత్తూరు ప్రాంతాల్లో పర్యటించి వర్షాలతో దెబ్బతిన్న తమలపాకు, అరటితోటలను పరిశీలించారు. రైతులు సురేంద్రరెడ్డి, ఆసిమ్, శ్రీనివాసులురెడ్డితో మాట్లాడి పంట నష్ట వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ దశలో పంట నష్టం జరిగింది.. ఎంత విస్తీర్ణం దెబ్బతినింది.. ఎరువులు, పురుగు మందుల ఖర్చు తదితరాలను ఆరాతీసి వివరాలను నమోదు చేసుకున్నారు. జగదేవిపేటలో సబ్‌స్టేషన్‌ను పరిశీలించి విద్యుత్ శాఖ అధికారులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. వర్షంతో కొత్తూరులో కూలిన ఇంటిని పరిశీలించి యజమాని రమణమ్మతో మాట్లాడారు. అనంతరం వెంకటాచలం మండలం పులతీగలపాడు వద్ద కనుపూరు కాలువకు పడిన గండిని పరిశీలించారు. తొలుత కోవూరుకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులకు జేసీ కూర్మనాథ్, ఆర్డీఓ మలోల ఘన స్వాగతం పలికారు. జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానాధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఆర్ అండ్ బీ ఎస్ఈ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బయటపడుతున్న అక్రమాల పుట్ట

- మెడికల్ కళాశాలలో విచారణ చేపట్టిన డిప్యూటీ డైరెక్టర్
- అవినీతిలో ఇద్దరు అధికారుల కొత్త కోణాలు



విచారణకు హాజరైన ఉద్యోగులు

నెల్లూరు సిటీ: నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కళాశాలలో ఇద్దరు అధికారుల అవినీతి, అక్రమాలపై ఫిర్యాదుల నేపథ్యంలో విచారణను గురువారం ప్రారంభించారు. కడప జీజీహెచ్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావును విచారణాధికారిగా ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా తొలి రోజు 30 మంది వైద్యులు, సిబ్బందిని విచారించగా, మిగిలిన 16 మందిని శుక్రవారం విచారించనున్నారు. మెడికల్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ సునీతా పురుషోత్తం, సీనియర్ అసిస్టెంట్ బీఎల్ఎన్ ఆచార్యులుపైనే పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది. విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

ఒక్కో ఉద్యోగానికి రూ.50 వేలు..!

మెడికల్ కళాశాల, జీజీహెచ్‌లో వివిధ ఉద్యోగాలకు సంబంధించి మొత్తం 500 పోస్టులకుపైగా ఉన్నాయి. అయితే సదరు అధికారి నిబంధనలను పక్కనబెట్టి నియామకాలు కల్పించారు. ఈ క్రమంలో ఒక్కొక్కరి నుంచి రూ.50 వేల వరకు వసూలు చేశారని సమాచారం. ఇలా దాదాపు రూ.రెండు కోట్లకు పైగా సేకరించారని తెలుస్తోంది. సమాచారం లేకుండా విధులకు ఉద్యోగులు గైర్హాజరైనా.. వారి నుంచి భారీగా వసూలు చేసి రికార్డులను తారుమారు చేసి హాజరువేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవినీతిలో కొత్త కోణాలు బయటపడుతుండటంతో విచారణాధికారి సైతం అవాక్కయ్యారు. కాగా కళాశాల, జీజీహెచ్‌లోని వైద్యులు, సిబ్బందితో పాటు అర్హత ఉండి ఉద్యోగం పొందలేని వారిని శుక్రవారం విచారించనున్నారు.

వేగవంతంగా గృహ నిర్మాణాలు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్



వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా అధికారులు

నెల్లూరు(దర్గామిట్ట): నవరత్నాలు, పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీల్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఆదేశించారు. రీ సర్వే పురోగతి, జాతీయ రహదారులకు భూసేకరణ, గోడౌన్లకు భూ కేటాయింపు, కామన్ ఫెసిలిటీ సెంటర్ల నిర్మాణాల పురోగతి, తుఫాన్‌తో దెబ్బతిన్న పంటల పరిస్థితి తదితరాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌ను విజయవాడలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి గురువారం ఆయన నిర్వహించారు. కలెక్టరేట్లోని శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కమిషనర్ వికాస్ మర్మత్, డీఆర్వో లవన్న, డీపీఓ సుస్మిత, డీఆర్డీఏ, డ్వామా, హౌసింగ్ పీడీలు సాంబశివారెడ్డి, వెంకట్రావు, నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రంగవరప్రసాద్, డీసీఓ సుధాభారతి, పశుసంవర్ధక శాఖ జేడీ మహేశ్వరుడు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ హనుమాన్‌ప్రసాద్ తదితరులు హాజరయ్యారు. ఫేజ్ – 2లో నిర్దేశించిన ఐదు లక్షల ఇళ్ల నిర్మాణాలకు గానూ లక్ష్యాలను రూపొందించుకొని, త్వరగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని సీఎస్ పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్దేశించిన షెడ్యూల్ మేరకు నిర్వహించి విజయవంతం చేయాలని ఆదేశించారు. అదే విధంగా వివిధ అంశాలపై సమీక్షించారు.

నాడు అభివృద్ధి కాగితాలకే పరిమితం

- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



పట్టాను అందజేస్తున్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పొదలకూరు: గత టీడీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం కాగితాలకే పరిమితమయ్యాయని.. ఇంటి నివేశన స్థలాలకు పట్టాలను అందజేసి పొజిషన్ చూపకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేశారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని సూరాయపాళెంలో 212 పేద కుటుంబాలకు ఇంటి నివేశన స్థలాలను గురువారం అందజేసిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వం ప్రచారం చేసుకునేందుకే స్థలాలకు పట్టాలను అందజేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వంలో లేఅవుట్లు నిర్మించి నివేశన స్థలాలకు పట్టాలను అందజేసి స్థలాలను చూపుతున్నామని వివరించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వ స్థలాలు లభ్యం కాకపోతే ప్రైవేట్ స్థలాలను కొనుగోలు చేసి పేదలకు అందజేశామని పేర్కొన్నారు. ఒక్క సర్వేపల్లి నియోజకవర్గంలోనే 2,958 కుటుంబాలకు చెందిన 4,400 ఎకరాల చుక్కల భూములకు పరిష్కారం లభించిందని తెలిపారు. సామాజిక పింఛన్ల కోసం ఏడాదికి రూ.1,800 కోట్లను ఖర్చు చేస్తున్నామని వెల్లడించారు.

అభివృద్ధిని అడ్డుకుంటున్న సోమిరెడ్డి

సర్వేపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగితే పుట్టగతులు ఉండవని భావించిన సోమిరెడ్డి నిద్రలేచింది మొదలు అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి డబ్బులు దండుకునే కార్యక్రమానికి అధిక ప్రాధాన్యమిస్తున్నారని మండిపడ్డారు. సర్వేపల్లి చరిత్రలో కనీవినీ ఎరుగని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలో తాను చేశానని తెలిపారు. సర్వేపల్లి నుంచి తానే పోటీ చేస్తానని సోమిరెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నానని, తన చేతిలో ముచ్చటగా మూడోసారి ఓడిపోయేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. తహసీల్దార్ వీరవసంతరావు, సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఎంపీపీ సుబ్బరాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు తెనాలి నిర్మలమ్మ, ఎంపీటీసీ పెంచలనాయుడు, పార్టీ మండల కన్వీనర్ పెదమల్లు రమణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, నేతలు పులి సుబ్బారెడ్డి, ములుమూడి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఎస్‌యూతో బీఈసీ సొల్యూషన్స్ ఎంఓయూ

వెంకటాచలం : విక్రమ సింహపురి యూనివర్సిటీతో బయో ఎన్విరో కెమికల్ సొల్యూషన్స్ (విశాఖపట్నం) ఎంఓయూ కుదుర్చుకుంది. వెంకటాచలం మండలం కాకుటూరు సమీపంలో గల వీఎస్‌యూలో వీసీ సుందరవల్లి సమక్షంలో రిజిస్ట్రార్ రామచంద్రారెడ్డి, బయో ఎన్విరో కెమికల్ సొల్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ మోహన్‌రెడ్డి గురువారం పరస్పర ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడారు. వీఎస్‌యూకు న్యాక్ – ఏ గ్రేడ్ గుర్తింపుతో మంచి పేరొచ్చిందన్నారు. ఈ ఎంఓయూతో విద్యార్థులు, అధ్యాపకులకు స్కిల్ డెవలప్‌మెంట్ ఇంక్యుబేషన్ అండ్ ఇంటర్న్‌షిప్‌పై అవగాహన, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, వెబినార్స్, వర్క్‌షాప్స్, సెమినార్లలో పాల్గొనే ఉపయోగాలు ఉన్నాయని తెలియజేశారు. ప్రిన్సిపల్ విజయానంద్ కుమార్‌బాబు, డాక్టర్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్‌తో అపార నష్టం

- శాఖల వారీగా నష్ట వివరాల విడుదల

నెల్లూరు(దర్గామిట్ట): మిచాంగ్ తుఫాన్‌తో జిల్లాలో శాఖల వారీగా జరిగిన నష్ట వివరాలను కలెక్టరేట్ నుంచి గురువారం విడుదల చేశారు. జిల్లాలోని 34 మండలాల్లో గల 135 గ్రామాల్లో 35,627 మంది వర్షాలతో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు.

➡ 15,284.81 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఇందులో వ్యవసాయ శాఖ కింద 11257.88, ఉద్యాన శాఖ కింద 4026.93 ఎకరాలున్నాయి.

➡ వివిధ దశల్లోని 1363 గృహాలు దెబ్బతినగా, సుమారు 31,950 గృహాల్లోకి వరద నీరు చేరింది. దీని ద్వారా దాదాపు రూ.2.18 కోట్ల నష్టం వాటిల్లింది.

➡ పశుసంవర్ధక శాఖకు సంబంధించి రూ.5.92 లక్షల నష్టం సంభవించింది.

➡ ఆర్ అండ్ బీకి సంబంధించి 639.4 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయి.

➡ పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన 66 రోడ్లు.. 203.2 కిలోమీటర్ల మేర దెబ్బతినగా రూ.46.38 కోట్ల మేర నష్టం వాటిల్లింది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కింద 12.81 కిలోమీటర్ల మేర రోడ్లు, 2.88 కిలోమీటర్ల డ్రెయిన్లు దెబ్బతిన్నాయి.

➡ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద రూ.4091.33 లక్షలు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు రూ.79.89 లక్షల నష్టం వాటిల్లింది.

➡ 144 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి 9119 మందిని తరలించారు.

➡ విద్యుత్ శాఖ అపారంగా నష్టపోయింది. రూ.1556.44 లక్షల నష్టం వాటిల్లింది.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

- కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి


ఆడుదాం ఆంధ్రా కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

విడవలూరు: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రాకు సంబంధించిన కిట్లను గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్ల బడ్జెట్‌తో ఈ నెల 26 నుంచి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తోందని తెలిపారు. క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, తదితర ఐదు రకాల ఆటలను గ్రామ సచివాలయ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించనున్నట్లు వివరించారు. అందుకు సంబంధించి ప్రతి సచివాలయానికి క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కిట్లు అందజేస్తున్నామని తెలిపారు. రాష్ట్రస్థాయిలో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖోలో విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ బహుమతి రూ.5 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.3 లక్షలు, తృతీయ బహుమతి రూ.2 లక్షలు అందజేయనున్నట్లు చెప్పారు. బ్యాడ్మింటన్ విజేతలకు ప్రథమ బహుమతి రూ.2 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.లక్ష, తృతీయ బహుమతి రూ.50 వేలు అందించనున్నట్లు తెలిపారు. డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, జెడ్పీటీసీ తుమ్మల లక్షయ్య, పార్టీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, ఎంపీపీ భవానమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభానురెడ్డి , ఎంపీడీఓ జీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తితో జగనన్న పాలన

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి


సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తూ పేదల సంక్షేమం, అభివృద్ధికి పాటు పడుతున్నారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 17వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ సంపద, అధికారం, విద్య, వైద్యం సమానంగా అందాలన్నది రాజ్యాంగ లక్ష్యం కాగా, పెత్తందార్లు పేదలకు వాటిని అందివ్వకుండా తొక్కిపెట్టి అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. కానీ గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అట్టడుగు వర్గాల సాధికారతకు చర్యలు తీసుకున్నారని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల రాజ్యాంగం నడిచిందని, వారిని ప్రసన్నం చేసుకుంటేనే సంక్షేమ పథకాలు అందేవని తెలిపారు. ప్రస్తుతం జగనన్న పేదరికమే ప్రామాణికంగా పారదర్శకంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని చెప్పారు. సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేశారని తెలిపారు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వివరించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతున్నారని తెలిపారు. అంబేడ్కర్, జ్యోతిరావు పూలే, బాబుజగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు అట్టడుగు వర్గాల మేలు కోసం నిరంతరం తపించారని, వారి ఆశయాల బాటలో నడుస్తున్న సీఎం వైఎస్ జగన్ బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతున్నారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లుతున్నాయన్నారు. మాయ మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నాయని, ప్రజలంతా గుర్తించి ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేరం వెంకటేశ్వర్లు, పేరం నాగరాజు, పందిటి కామరాజు, కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి కామయ్య, చెన్ను ప్రసాద్‌రెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, పులి రజని తదితరులు పాల్గొన్నారు.

సోమేశ్వరాలయ అభివృద్ధికి కృషి

- రూ.1.50 కోట్లతో పునర్నిర్మాణ పనులు
- ఆత్మకూరు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి


సోమేశ్వరాలయ పునర్నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి

సోమశిల: 900 ఏళ్ల చరిత్ర కలిగిన సోమేశ్వరాలయ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని, సోమేశ్వరాలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమశిలలోని సోమేశ్వరాలయ పునర్నిర్మాణ పనులను గురువారం ఆయన ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడేళ్ల క్రితం వచ్చిన వరదలకు సోమేశ్వరాలయ గాలిగోపురం, అమ్మవారి ఆలయం, నవగ్రహ మండపం కూలిపోయి ఆలయ రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులపై పలు దఫాలుగా అందరితో చర్చించి ఆలయానికి పూర్వ వైభవం తెచ్చేందుకు రూ.10 కోట్లు, పర్యాటకాభివృద్ధికి రూ.25 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించామన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను దశల వారీగా చేపట్టనున్నామని చెప్పారు. తొలుత రూ.1.50 కోట్లతో గాలి గోపురం నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు మ్యాచింగ్ గ్రాంట్ కింద రూ.50 లక్షలు తాము అందజేయగా, దేవాదాయశాఖ రూ.కోటి మంజూరు చేసిందని వివరించారు. వంశపారంపర్య ధర్మకర్తలు, భక్తుల సూచనల మేరకు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా గాలి గోపురం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని దేవాదాయశాఖ అధికారులను కోరారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తున్న జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డిని అభినందించారు. పర్యాటకాభివృద్ధి కోసం రూ.15 కోట్లతో ప్రతిపాదనలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి అందజేశామని వివరించారు. సోమశిల జలాశయానికి వచ్చే పర్యాటకులు, ఆలయానికి వచ్చే భక్తులకు వసతి గదులు, ఇతర మౌలిక వసతు కృషి చేస్తామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, మండల సీనియర్ నాయకుడు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు ఉప్పల విజయ్‌కుమార్, ఉప్పల సోమసుందరరమూర్తి, జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, సోమశిల ఈఈ దశరథరామిరెడ్డి, శాప్ డైరెక్టర్ కాలువ నరసింహులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధిపై చర్చకు సిద్ధమా?

- నారాయణకు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సవాల్


డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగర నియోజకవర్గ అభివృద్ధిపై నారాయణకు చిత్తశుద్ధి ఉంటే ప్రజాక్షేత్రంలో చర్చకు రావాలని నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సవాల్ విసిరారు. నగర నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ మూడో మైలు సెంటర్‌లోని శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరాలయం వద్ద రూ.20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మధురానగర్‌లో డ్రైనేజీ, మల్లెతోటలో రోడ్డు, డ్రైనేజీ, కిసాన్‌నగర్‌లోని రెండు వీధుల్లో డ్రైనేజీ పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు. నగర నియోజకవర్గ అభివృద్ధిపై ప్రజాక్షేత్రంలో చర్చకు పిలిస్తే రాకుండా నారాయణ ఇష్టానుసారంగా మాట్లాడడం మంచిదికాదన్నారు. 3వ డివిజన్‌లో వివిధ సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.75 కోట్లను ప్రజలకు నేరుగా అందించామన్నారు. నగర నియోజవర్గం మొత్తం దాదాపు రూ.2వేల కోట్లను అందించామని వివరించారు. దాదాపు రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. పార్కులు, మున్సిపల్ పాఠశాలలు, అర్బన్ హెల్త్‌సెంటర్ల అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. మైపాడురోడ్డును నాలుగు లేన్లుగా విస్తరిస్తూ సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రంగనాయకులపేట రైల్వేగేట్ వద్ద వారధి సెంటర్‌లో అండర్‌పాస్‌ల నిర్మాణానికి రూ.80 కోట్లతో టెండర్లు పిలిచామని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ విధంగా నగర నియోజకవర్గంలో ఒక్క రూపాయి కూడా అప్పులేకుండా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో 12శాతం వడ్డీతో హడ్కో నుంచి రుణం తీసుకుని ప్రజలపై భారం మోపి నగరమంతా గుంతలు తవ్వడం తప్పా ఏమి చేశారని ప్రశ్నిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తరువాత 14శాతం వడ్డీతో ఆ అప్పు దాదాపు రూ.800 కోట్ల మేరా చెల్లించామని తెలిపారు. తల్లిదండ్రులు లక్షల రూపాయలు చెల్లించి వారి బిడ్డలను నారాయణ విద్యా సంస్థల్లో చేర్పి స్తే బోధనా సిబ్బందితో నారాయణ పాఠాలు చెప్పించడం మానేసి ఎన్నికల పనులకు వినియోగించుకోవడం సిగ్గుచేటన్నారు. కార్పొరేటర్ సంక్రాంతి అశ్విని, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకోనున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డి

ఉదయగిరి: వైఎస్సార్‌సీపీ నుంచి సస్పెండైన ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీ సభ్యత్వాన్ని శుక్రవారం తీసుకోనున్నారు. గత శాసనమండలి ఎన్నికల్లో పార్టీని ధిక్కరించి టీడీపీ తరఫున ఎమ్మెల్సీ బరిలో ఉన్న అభ్యర్థులకు ఓటేశారని ఆయన్ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన లోకేశ్ పాదయాత్రకు సంఘీభావం ప్రకటించి టీడీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల చంద్రబాబును కలిసి ఉదయగిరి అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి టీడీపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. వీలుకాకపోతే కనీసం ఆత్మకూరుకైనా తమ అభ్యర్థిత్వాన్ని పరిశీలించాలని కోరారని సమాచారం. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టీడీపీ సభ్యత్వం తీసుకొని ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తూ ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నట్లు తెలిసింది.

నిమ్మధరలు (కిలో)

పెద్దవి : రూ.25
సన్నవి : రూ.17
పండ్లు : రూ.5

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ (లైవ్)	: రూ.120
లేయర్ (లైవ్)	: రూ.100
బ్రాయిలర్ చికెన్	: రూ.210
స్కిన్‌లెస్ చికెన్	: రూ.234
లేయర్ చికెన్	: రూ.170



స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, డి.నం.3-4-1013/ఎ, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ ఐడి: sbi.18359@sbi.co.in.

అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ టి.వీరభద్రరావు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
ఇ-మెయిల్ ఐడి : sbi.18359@sbi.co.in, మొబైల్ నం.8688851234, ల్యాండ్ లైన్ నం. (కార్యాలయం) : 040-23147107

స్థిరాస్తుల అమ్మకం కోసం అమ్మకం ప్రకటన

అనుబంధం-IV A (రూల్ 8(6)లోని నిబంధనలు చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, అవి **మెసర్స్ సౌభాగ్యలక్ష్మి రా & బాయిల్డ్ రైస్ మిల్,** సర్వే నం. 226/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002 మరియు **1) శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, 2) శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు, 3) శ్రీమతి వడ్లమూడి సురేఖ, 4) శ్రీమతి వడ్లమూడి పూర్ణిమ,** క్ర.సం.1 నుండి 4 వారందరి నివాసం: డి.నం. 3-1241/1, నాగేంద్ర నగర్, శెట్టిగుంట రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **5) శ్రీమతి మాదాల లావణ్య, 6) శ్రీమతి వడ్లమూడి ప్రవీణ,** ఇరువురి నివాసం: డి.నం. 25-2-360, న్యూ మిలిటరీ కాలనీ, చర్చ్ ఎదురుగా, పొదలకూరు రోడ్, నెల్లూరు, పిన్ నం. 524004, **7) శ్రీమతి బొల్లినేని సునీత,** డి.నం. 3-124/1, నాగేంద్ర నగర్, నాగులపుట్ట, శెట్టిగుంట రోడ్ నెల్లూరు, పిన్ నం. 524002 **(గ్యారంటార్లు)** మరియు **8) మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్,** సర్వే నం. 228/2, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర., **9) మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్,** సర్వే నం. 228/2-1, నవలక్ గార్డెన్స్, మైపాడు రోడ్, నెల్లూరు-524 002, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా, ఆం.ప్ర. **(కార్పొరేట్ గ్యారంటార్లు)** వారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన **13.12.2023 నాటికి రూ. 45,17,93,974/-** (నలభై ఐదు కోట్ల పదిహేడు లక్షల తొంభై మూడు వేల తొమ్మిది వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + వర్తింపచేయని వడ్డీ + ఆ తరువాత చేసుకున్న రికవరీలను తగ్గించి ఛార్జీలు + అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవాటితో రాబట్టుకొనుటకు **02.01.2024న "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికపై విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు/ గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తుల వివరణ

అస్తి నం.1 : A. టైటిల్ డీడ్ నం.1497/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ ఈ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ స్థలంలో ఎ.2.68 సెంట్లు లేదా 12971.2 చ.గ.ల విస్తీర్ణం కలిగి ఉండి సర్వే నం.లు 223/2C, 223/2B 228/2-1, 228/2, 218/2 లోని నవలాకుల గార్డెన్స్. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్, **పశ్చిమం:** శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, **ఉత్తరం:** శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ అస్తి.
B. టైటిల్ డీడ్ నం.1499/2010 తేది: 31-03-2010 డాక్యుమెంట్ ప్రకారం M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ యొక్క భూమి.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్ పేరున గల సర్వే నం. 228/2-1లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని నవలాకుల గార్డెన్స్, మైపాడు రోడ్, 410 అంకణములు మరియు 36 చ.అ.ల ఫ్యాక్టరీ భూమితోపాటు కమర్షియల్ షెడ్ యావత్తు. సరిహద్దులు: **తూర్పు:** M/s. శ్రీ సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్, **దక్షిణం:** కొంత విస్తీర్ణం శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ భూమి మరియు కొంత విస్తీర్ణం జి. కృష్ణయ్య నాయుడు మరియు ఇతరుల భూమి, **పశ్చిమం:** యనమల వెంకయ్య మరియు ఇతరులచే విక్రయించబడిన భూమి, **ఉత్తరం:** గుడి (టెంపుల్).

రిజర్వు ధర : రూ. 19,07,10,000/-; బయానా: రూ. 1,90,71,000/-; బిడ్ పెంపుదల: 1,00,000/-
అస్తి ఐడి నం. : SBIN77674704522
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.2 : టైటిల్ డీడ్ నం.1498/2010 తేది: 31-03-2010, 2015/2010 తేది: 22-04-2010, M/s. శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, నవలాకుల గార్డెన్స్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, ఈ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ స్థలంలో సర్వే నం.లు 228/1, 228/2 లోని ప్రస్తుత సబ్ డివిజన్‌లోని సర్వే నం. 228/2-1, 218/2, 223/2B లో 151 అంకణములు మరియు 13 చ.అ.లు లేదా 1209.444 చ.గ.ల లోని సైట్ అందులో 658 చ.అ.ల ఆర్‌సిసి బిల్డింగ్ మరియు 7106 చ.అ.ల ఎసిసి నిర్మాణం. సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** మైపాడు రోడ్, **పశ్చిమం:** జి. కృష్ణయ్య నాయుడుకు చెందిన భూమి, **ఉత్తరం:** సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్.

రిజర్వు ధర : రూ. 2,77,95,000/-; బయానా: రూ. 27,79,500/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77718571195
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.3 : టైటిల్ డీడ్ నం.1500/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి కృష్ణ సాయి రైస్ మిల్ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల తోటలు ఏరియా, సర్వే నం. 223/2D లో ఎ.0.51 సెంట్లు లేదా 2468.4 చ.గ.ల స్థలం సరిహద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్, **పశ్చిమం:** అవుల వెంకయ్య భూమి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** అవుల మీరయ్య భూమి.

రిజర్వు ధర : రూ. 2,75,40,000/-; బయానా: రూ. 27,54,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77729466360
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.4 : టైటిల్ డీడ్ నం.1501/2010 తేది: 31-03-2010, డాక్యుమెంట్ ప్రకారం శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు, శ్రీ వడ్లమూడి వెంకటేశ్వర రావు యొక్క భూమి.
శ్రీ వి.గోపాల్ నాయుడు మరియు శ్రీ వి. వెంకటేశ్వర రావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల గార్డెన్స్ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, నెల్లూరు సిటీ, నవలాకుల గార్డెన్స్, సర్వే నం. 223/2, 228/2 అది సర్వే నం. 228/2-1గా సబ్ డివిజన్ చేయబడింది (మొత్తం ఎ.0.75 సెంట్లలో) 15 అంకణములు లేదా 100.335 చ.మీ.ల ఖాళీ భూమి, 648 చ.అ.ల ACC రూఫ్‌తో సహా. సరిహద్దులు: **తూర్పు:** అంబేద్కర్ నగర్ రోడ్, **దక్షిణం:** వరలక్ష్మి ఇల్లు, **పశ్చిమం:** సౌభాగ్యలక్ష్మి రైస్ మిల్ సైట్, **ఉత్తరం:** అంబేద్కర్ నగర్ రోడ్ కొంత విస్తీర్ణం మరియు కొంత విస్తీర్ణం వి. గోపాల్ నాయుడు మరియు ఇతరుల సైట్.

రిజర్వు ధర : రూ. 14,52,650/-; బయానా: రూ. 1,46,000/-; బిడ్ పెంపుదల: 10,000/-
అస్తి ఐడి నం. : SBIN77729501838
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 1.00 గం.ల నుండి మ. 2.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.5 : టైటిల్ డీడ్ నం.3090/2015 తేది: 29-06-2015, శ్రీ వడ్లమూడి గోపాల్ నాయుడు మరియు వడ్లమూడి సురేఖ యొక్క భూమి.
గోపాల్ నాయుడు మరియు వడ్లమూడి సురేఖ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్-రిజిస్ట్రేషన్, ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు రూరల్ మండలం, అల్లీపురం మజర, నవలాకుల తోట గ్రామ పంచాయతీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, సర్వే నం. 167-2లో ఎ.1.08 సెంట్లు, సర్వే నం. 229-2లో ఎ.1.02 సెంట్లు, సర్వే నం. 230-A1 లో ఎ.2.34 సెంట్లు భూమి, మొత్తం ఎ. 4.44 సెంట్ల భూమి అందులో ఎ.1.78 సెంట్లు అందులో దక్షిణం వైపు ఎ.0.89 సెంట్లు లేదా 0.360 హెక్టార్ల భూమి. సరిహద్దులు: **తూర్పు:** పిడూరు శ్రీనివాసులు రెడ్డి భూమి, **దక్షిణం:** M/s. సౌభాగ్యలక్ష్మి రా అండ్ బాయిల్డ్ రైస్ మిల్ యొక్క భూమి, **పశ్చిమం:** డొంక, **ఉత్తరం:** మిగిలిన భూమి. (గమనిక : అస్తిలో సుమారు ఎ.0.09 సెంట్ల విస్తీర్ణంలో టెంపుల్ నిర్మించినందున పైన తెలిపిన అస్తి విలువను ఎ. 0.80 సెంట్లుగా పరిగణించాము).

రిజర్వు ధర : రూ. 4,29,30,000/-; బయానా: రూ. 42,93,000/-; బిడ్ పెంపుదల: 50,000/-
అస్తి ఐడి నం. : SBIN77718571184
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 2.00 గం.ల నుండి మ. 3.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

అస్తి నం.6 : (I) : టైటిల్ డీడ్ నం.: టైటిల్ డీడ్ నం.: 2285/2013 తేది: 22-05-2013,2286/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వి.పూర్ణిమ యొక్క భూమి.
షెడ్యూల్-A: శ్రీ వడ్లమూడి పూర్ణిమ పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No.132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం.సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం బచ్చల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** రోడ్.
షెడ్యూల్-B: "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-2. సరిహద్దులు: **తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.
(II) : **టైటిల్ డీడ్ నం.: 2287/2013 తేది: 22-05-2013, 2288/2013, తేది: 22-05-2013, డాక్యుమెంట్ ప్రకారం వడ్లమూడి వెంకటేశ్వరరావు యొక్క భూమి.**
షెడ్యూల్-A: శ్రీ వడ్లమూడి వెంకటేశ్వరరావు పేరున కలిగి ఉండి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట్ సబ్-రిజిస్ట్రేషన్ వద్ద, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉండి, నెల్లూరు బిట్-II ఏరియా, ప్రస్తుత నెల్లూరు సిటీలో C.A.S. No. 132, నవాబ్‌పేట్, నాగేంద్రనగర్, మున్సిపల్ వార్డ్ నం.3, డోర్ నం.1206 దగ్గర అవిభాజ్య 3.50 అంకణములు లేదా 28 చ.గ.ల సైట్ అందులో ఉత్తరం వైపు 48 అంకణములు లేదా 384 చ.గ.ల స్థలం. సరిహద్దులు : **తూర్పు :** కొంత విస్తీర్ణం బచ్చల పద్మ ఇల్లు, కొంత విస్తీర్ణం వెంకయ్య ఇల్లు, కొంత విస్తీర్ణం బద్దిపూడి మాలకొండయ్య ఇల్లు, **దక్షిణం:** ఎస్.వెంకట కృష్ణయ్య స్థలం, **పశ్చిమం:** P.R. నగర్ హౌస్ కాంపౌండ్ వాల్, **ఉత్తరం:** 30 అడుగుల రోడ్డు.
షెడ్యూల్-B : "S.L.V. హైట్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో 1070 చ.అ.ల (కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణం గల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-1. సరిహద్దులు: **తూర్పు:** కొంత విస్తీర్ణం కామన్ స్టెయిర్ కేస్, కొంత విస్తీర్ణం కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** ఖాళీ.
గమనిక : S.L.V. హైట్స్‌లోని ఫ్లాట్ నం. G1 మరియు G2 కలిపి మేము ఇ-వేలం నిర్వహిస్తున్నాము.

రిజర్వు ధర : రూ. 64,60,000/-; బయానా: రూ. 6,46,000/-; బిడ్ పెంపుదల: 25,000/-
అస్తి ఐడి నం. : SBIN77729514167
వేలం తేది : 02.01.2024 మరియు వేలం సమయం : మ. 3.00 గం.ల నుండి సా. 4.00 గం.ల వరకు
ముగిసేంతవరకు ప్రతి బిడ్ కోసం 10 నిమిషాల ఆటో పొడిగింపుతో

గమనిక : అస్తి నం. 01 నుండి అస్తి నం. 06 కూడా, 1. మెసర్స్ శ్రీ సౌభాగ్యలక్ష్మి ప్యాడీ బాయిలింగ్ ఇండస్ట్రీస్, 2. మెసర్స్ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి రైస్ మిల్ యొక్క సెక్యూర్ లయబిలిటీల నిమిత్తం తనఖా పెట్టబడినవి.
బిడ్ దరఖాస్తుల స్వీకరణకు అఖరి తేది : 01.01.2024న సా. 5.00 గం.ల వరకు
అస్తి తనిఖీ తేదీ మరియు సమయం:ముందస్తు అపాయింట్‌మెంట్‌తో 01.01.2024 వరకు ఏ రోజునైనా ఉ.11.00 గం.ల నుండి సా.4.00 గం.ల వరకు.
గమనిక: 1) గ్రామపంచాయతీ పన్నులు/ మున్సిపల్ పన్నులు/ అస్తి పన్నులు/ వాటర్ ట్యాక్సెస్/ విద్యుత్ బిల్లు/ ఏదైనా ఇతర చట్టబద్ధమైన బకాయిలను గెలుపొందిన బిడ్డరు భరించాలి. 2) ఇ-వేలం తేదీ లోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన అస్తి యొక్క ఇ-వేలం అమ్మకాన్ని నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.

బయానా చెల్లింపు : కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనుట కోసం https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ అక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ **(https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp)** వద్ద తమంతట తాము నమోదు కావలెను. బిడ్డర్ల రిజిస్ట్రేషన్‌కు కనీసం 3 పని రోజులు తీసుకుంటుంది కాబట్టి బిడ్డర్లు వేలం తేదీకి తగినంత ముందుగా నమోదు చేసుకోవలెను. కాగోరు బిడ్డరు తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్‌ను దాఖలు చేయవలెను.

తనిఖీ మరియు ఏవైనా స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు **అధీకృత అధికారి కం అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ టి. వీరభద్రరావు, మొబైల్ నం. 8886851234, చీఫ్ మేనేజర్ శ్రీ ఎస్.ఆర్.పి. శ్రీనివాస్, మొబైల్ నం. 9949116911** లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్: **శ్రీ హరినాథ్ రెడ్డి, మొబైల్ నం. 9849189726**ను సంప్రదించవచ్చును.

అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: **a) https://bank.sbi/ www.sbi.co.in, b) https://ibapi.in, https://www.mstcecommerce.com/ auctionhome/ibapi/index.jsp** లో కూడా ఏర్పాటు చేసిన లింకను రిఫర్ చేయవలెను.

తేది: 14.12.2023 **సం/- అధీకృత అధికారి,**
ప్రదేశం: హైదరాబాద్ **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAMB-II, హైదరాబాద్**

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలికలు), నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

Rc.No.C/STORES/01/DPC/M&S/2023 Dated: 13.12.2023

టెండరు ప్రకటన

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలికలు), నెల్లూరు ఆధ్వర్యములో 2023-24 సంవత్సరమునకు గాను ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్‌కు సంబంధించిన ముడి సరుకులు, ఫిట్టర్ ట్రేడ్‌కు సంబంధించిన M.S Flat and MS Round rods మరియు డ్రెస్ మేకింగ్‌కు సంబంధించిన బట్టలు (Clothes) సరఫరా చేయుటకు ఆసక్తి గల టెండరుదారుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ప్రధానాచార్యులు ఇచ్చే ఇండెంట్ ప్రకారం ఆయా సరఫరాదారుల సొంత ఖర్చులతో అప్పు ప్రాతిపదికన సరఫరా చేయవలసిఉండును.

టెండర్ షెడ్యూల్ కొరకు టెండరు వేయు అభ్యర్థులు Principal, Govt. ITI Girls Nellore పేరు మీద **Rs.1,000/- డిమాండ్ డ్రాఫ్ట్** ద్వారా (Canara Bank, బృందావనం (మెయిన్) బ్రాంచ్ నందు చెల్లుబాటు అయ్యేట్లు) చెల్లించి టెండర్ ఫారం పొందగలరు. అన్నీ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వ్యక్తులు పూర్తి చేసిన టెండర్లను, టెండరుదారుని పూర్తి చిరునామాను వివరముగా వ్రాసి Principal, Govt. ITI (Girls), Nellore కార్యాలయమున ఉంచిన బాక్స్ నందు వేయవలెను.

1. ఆలస్యంగా వేసిన టెండర్లను పరిశీలించబడవు.
2. తేది **16.12.2023** ఉదయం **10.30** నుండి **28.12.2023** సాయంత్రం **05.00** గంటల వరకు టెండర్ ఫారంలు విక్రయించబడును. పూర్తి చేసిన టెండర్లు Principal, Govt. ITI (Girls), Nellore కార్యాలయమున ఉంచిన టెండర్ బాక్స్ నందు **తేది 29.12.2023** సాయంత్రం **05.00** గంటల లోపు వేయవలెను.

శ్రీయుత జాయింట్ కలెక్టర్, నెల్లూరు వారి సమక్షంలో **తేది 30.12.2023** మధ్యాహ్నం **4.00 PM** గంటలకు సీల్డు బాక్సు తెరచి టెండర్ ఖరారు చేయబడునని శ్రీమతి షేక్ రజియా ప్రిన్సిపాల్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలికలు), నెల్లూరు తెలిపారు. టెండర్ రద్దు చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, జిల్లా కొనుగోలు కమిటీ వారికి పూర్తి అధికారం కలదు.

Sd/- జాయింట్ కలెక్టర్ / చైర్మన్
జిల్లా కొనుగోలు సంస్థ, నెల్లూరు జిల్లా వారి తరఫున
Principal, Govt. ITI Girls, Nellore

యాక్సిస్ ఫైనాన్స్

(అనుబంధం IV (రూల్-8(1) చూడండి)

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కోసం)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడే అనుబంధం IV ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ (AFL) యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **17 ఆగస్టు 2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీచేసి, రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు): **శ్రీ తేనేర్ సనీల్ (రుణగ్రహీత మరియు తనఖాదారు), శ్రీమతి తేనేరు రత్నమ్మ (సహ-రుణగ్రహీత),** చిరునామా: ఉప్పలపాడు, పెదపుత్తేడు, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524317 మరియు డి.నం.27-3-426, బాలాజీనగర్, మస్జిద్ సెంటర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - 524002, ఆంధ్రప్రదేశ్ వారిని సదరు నోటీసులో తెలిపిన విధంగా **17 ఆగస్టు 2023** నాటికి మొత్తం **రూ.34,17,219/- (ముప్పైనాలుగు లక్షల పదిహేడు వేల రెండువందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)**తో పాటు నేటివరకు కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై తదుపరి వడ్డీని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరారు.

రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తులను దిగువ సంతకందారు **14 డిసెంబర్ 2023**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తులతో ఎలాంటి వ్యవహారము జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(ల)ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది మరియు సదరు ఆస్తులతో జరిపే ఎలాంటి వ్యవహారమైనా **17 ఆగస్టు 2023** నాటికి మొత్తం **రూ.34,17,219/- (ముప్పైనాలుగు లక్షల పదిహేడు వేల రెండువందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు పూర్తి మొత్తం చెల్లించేంత వరకు లేదా పూర్తిగా వసూలయ్యే వరకు యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలు మొ.వాటితో పాటు కాంట్రాక్చువల్ రేటు వంతున దానిపై తదుపరి వడ్డీ యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జికి లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని ఉపసెక్షన్ (8) మరియు ఉపసెక్షన్ (13)లోని ప్రొవిజన్లను గమనించవలసిందిగా రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(ల)ను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఐటమ్ నం.1: స్థిరాస్తి భూమి వివరణ: S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం ఏరియా, సర్వే నం.426లో ఎ.4.04 సెంట్ల భూమి ఎల్.పి. నం.34/1991 ప్రకారం DTP హైదరాబాద్‌చే అప్రూవ్ లేఅవుట్ ప్లాన్ ప్లాట్లుగా విభజించబడింది, మున్సిపల్ వార్డు నం.24-1, డోర్ నం.1920 దగ్గర, ప్లాన్ ప్లాట్ల ప్రకారం 35x70 విస్తీర్ణం ప్లాట్ నం.63 - 34.03 అంకణములు మరియు ప్లాట్ నం.64 - 34.03 అంకణములు, మొత్తం విస్తీర్ణం 68.04 అంకణములు లేదా 455.119 చ.మీటర్ల ఖాళీ సైట్ యావత్తు మరియు **సరిహద్దులు:- తూర్పు:** 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నం.65లోని సైట్, **పశ్చిమం:** ప్లాట్ నం.లు 71, 71లోని సైట్, **ఉత్తరం:** 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు.

ఐటమ్ నం.2: S.P.S.R నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, కొండాయపాలెం ఏరియా, సర్వే నం.426లో ఎ.4.04 సెంట్ల భూమి ఎల్.పి. నం.34/1991 ప్రకారం DTP హైదరాబాద్‌చే అప్రూవ్ లేఅవుట్ ప్లాన్ ప్లాట్లుగా విభజించబడింది, మున్సిపల్ వార్డు నం.24-1, డోర్ నం.1920 దగ్గర, ప్లాన్ ప్లాట్ల ప్రకారం 35x70 విస్తీర్ణం ప్లాట్ నం.65-34.02 అంకణములు మరియు తూర్పు 48, దక్షిణం 58, పశ్చిమం 56, ఉత్తరం 58 విస్తీర్ణం ప్లాట్ నం.66 - 41.88 అంకణముల సైట్, అందులో ఉత్తరంవైపు 35.38 అంకణములు మరియు ప్లాట్ నం.67 విస్తీర్ణం 32.22 అంకణముల సైట్, అందులో తూర్పువైపు 6.5 అంకణములు, మూడు ప్లాట్ల మొత్తం విస్తీర్ణం 75.09 అంకణములు లేదా 505.695 చ.మీటర్లు లేదా 600.72 చ.గజాల ఖాళీ సైట్ యావత్తు మరియు **సరిహద్దులు:- తూర్పు:** 33 అడుగుల వెడల్పు లేఅవుట్ రోడ్డు, **దక్షిణం:** కొంత విస్తీర్ణం డొంక రోడ్డు మరియు కొంత విస్తీర్ణం ప్లాట్ నం.67లోని మిగతా సైట్, **పశ్చిమం:** ప్లాట్ నం.లు 67, 69, 70లోని సైట్, **ఉత్తరం:** ప్లాట్ నం.64లోని సైట్.

ఈ సరిహద్దులలో 75.09 అంకణములు లేదా 507.695 చ.మీటర్లు లేదా 600.72 చ.గజాల గల విస్తీర్ణంగల ఖాళీ సైట్. పైన తెలిపిన రెండు ఐటమ్స్ మొత్తం విస్తీర్ణం 143.13 అంకణములు లేదా 957.396 చ.మీటర్లు లేదా 1145.04 చ.గజాల విస్తీర్ణంగల ఖాళీ సైట్, అందులో అన్ని అవిభాగ హక్కులతో సహా 3.04 అంకణములు లేదా 22.742 చ.మీటర్లు లేదా 27.2 చ.గజాల గల విస్తీర్ణంగల సైట్.

ఫ్లాట్ వివరణ: పైన తెలిపిన ఐటమ్ నం.1 మరియు 2లో నిర్మించబడిన "హిందూజా రెసిడెన్సీ" అనే పేరుగల అపార్ట్‌మెంట్ భవనంలో ఉన్న 1వ అంతస్తులోని 1050 చ.అ. లేదా 97.547 చ.మీటర్ల విస్తీర్ణం గల రెసిడెన్షియల్ ఫ్లాట్ నం.202తో పాటు RCC రూఫ్ ఫ్లాట్ కామన్ ఏరియా యావత్తు మరియు **సరిహద్దులు:- తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** ఖాళీ, **పశ్చిమం:** ఖాళీ, **ఉత్తరం:** కొంత విస్తీర్ణం లిఫ్ట్ మరియు కొంత విస్తీర్ణం ఖాళీ.

ఈ సరిహద్దులలో 1050 చ.అ. లేదా 97.547 చ.మీటర్ల విస్తీర్ణంతో పాటు RCC రూఫ్ ఫ్లాట్ కామన్ ఏరియా సహా అందులో స్టిల్ట్ ఫ్లోర్ నం.202లోని 100 చ.అ. లేదా 9.290 చ.మీటర్ల కార్ పార్కింగ్ ఏరియా యావత్తు, ఈ ఐటమ్ బిగించబడిన డోర్లు, డోర్‌ఫ్రేములు, కిటికీలు, సీలింగ్ ఫిట్టింగ్స్, ఒక అడుగు సైట్, కరెంట్ సర్వీస్, మీటర్, సెక్యూరిటీ డిపాజిట్, ఎలక్ట్రికల్ ఫిటింగ్స్, వైరింగ్, లిఫ్ట్, బాత్‌రూమ్, నాలుగువైపుల ప్రహరీగోడలు, హ్యాండ్‌పంప్ మొ.గు వాటితో పాటు కామన్ ఎమినిటీస్ మరియు ఉమ్మడి హక్కులతో పాటు అన్ని అవిభాగ అనుబంధ హక్కులు.

*పైన తెలిపిన సెక్యూరిటీ టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా సెక్యూర్ చేయబడింది మరియు మెమోరాండమ్ ఆఫ్ ఎంట్రీ తేది 04.02.2022 రిజిస్ట్రేషన్ నం.1335/2022

తేది: 14/12/2023, ప్రదేశం: నెల్లూరు **అధీకృత అధికారి, యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్**

ఫ్యాషన్

సంప్రదాయ వేడుకలకు గ్రాండ్‌గా తయారవ్వాలంటే అతివలు ఎంచుకునే మొదటి ఎంపిక లంగా ఓణీ లేదా గాగ్రా చోలీ అవుతుంది. ఎంబ్రాయిడరీ లాంటి రిచ్ డిజైన్స్ లేవు అనుకునేవారు రీసెంట్‌గా ఆకట్టుకుంటున్న డిజిటల్ ప్రింట్ డిజైన్స్‌ని ఎంపిక చేసుకోవచ్చు. పురాణ గాథలు, ఫ్లోరల్, గ్రామీణ వాతావరణం నింపుకున్న డిజిటల్ డిజైన్స్ రిచ్‌లుక్‌తో అట్రాక్ట్ చేస్తున్నాయి.

డిజిటల్ మెరుపులు







మెటీరియల్

సంప్రదాయ వేడుకలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ కళగా సొంతం చేసుకోవాలనుకునేవారు ఈ డిజిటల్ ప్రింట్ డిజైన్స్‌ను ఎంచుకోవచ్చు. వీటిలో మెటీరియల్, డిజైన్ బట్టి ధరలు వేల రూపాయల నుంచి మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. రెడీ టు వేర్‌గానూ ఉన్న ఈ డిజైన్స్ అమ్మాయిలను, అమ్మలనూ ఆకట్టుకుంటున్నాయి.

కలంకారీ ప్రింట్స్

చందేరీ ఫ్యాబ్రిక్‌పైన పెన్ కలంకారీ మాత్రమే కాదు కలంకారీ ప్రింట్స్ కూడా కొత్త ఊపిరి పోసుకుంటున్నాయి. హ్యాండ్‌మేడ్ చేయించుకోవడానికి టైమ్ పడుతుంది అనుకునే వారు రెడీ టు వేర్‌గా ఉన్న కలంకారీ లెహంగా చోలీ డిజైన్స్‌ను ఎంచుకోవచ్చు.

పట్టుపైనా...

పట్టు లెహంగాలు ఎప్పుడూ రిచ్ లుక్‌ని ఇస్తాయి. అయితే, వీటిని మరింత గ్రాండ్‌గా తీర్చిదిద్దడానికి డిజిటల్ ప్రింట్స్ సందడి చేస్తున్నాయి. దుపట్టా, బ్లౌజ్, లెహంగా లు కొత్త లుక్‌తో మెరిసిపోతున్నాయి. సంప్రదాయ వివాహ వేడుకలు, పండుగల రోజుల్లో ఇవి కొత్త ప్రత్యేకతను నింపుకుంటున్నాయి.

వంటిల్లు

ఈ క్రిస్మస్‌కు సులభంగా... త్వరగా చేసుకోదగిన రుచికరమైన కుకీస్ ఈ వారం

రంగు రంగుల రుచులు


క్రిస్టమస్ సాఫ్ట్ కుకీస్



కావలసినవి: మైదా – మూడున్నర కప్పులు; వంటసోడా – టీస్పూను; ఉప్పు – అర టీస్పూను; పంచదార – ఒకటిన్నర కప్పులు; బటర్ – కప్పు; గుడ్లు – రెండు; వెనీలా ఎసెన్స్ – రెండు టీస్పూన్లు.

తయారీ: ● మైదా, వంటసోడా, ఉప్పుని ఒక గిన్నెలో వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి ● బటర్‌లో పంచదార వేసి క్రీమ్‌లా మారేంత వరకు బీటర్‌తో కలపాలి. తరువాత ఈ క్రీమ్‌ను రెండు గంటలు రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● రెండు గంటల తరువాత బటర్ క్రీమ్‌లో గుడ్లసొన, వెనీలా ఎసెన్స్, మైదా మిశ్రమం వేసి ముద్దగా కలుపుకోవాలి ● పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● రెండు గంటల తరువాత పిండి ముద్దను రొట్టెల్లా వత్తుకోవాలి ● ఈ రొట్టెను క్రిస్టమస్ ట్రీ, స్టార్స్, బొమ్మల ఆకారంలో కట్ చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి. కుకీస్ ఆకారాన్ని బట్టి ఫుడ్ కలర్ వేసుకోవచ్చు ● ఈ బేకింగ్ ట్రేను 400 డిగ్రీల ఫారిన్ హీట్ వద్ద పదినిమిషాలు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన క్రిస్టమస్ సాఫ్ట్ కుకీస్ రెడీ.

స్నీకర్ డూడుల్ కుకీస్



కావలసినవి: మైదా – మూడు కప్పులు; టార్టారిక్ యాసిడ్ – రెండు టీస్పూన్లు; కోషర్ సాల్ట్ – టీస్పూను; వంటసోడా – ముప్పావు టీస్పూను; బటర్ –కప్పు; పంచదార – ఒకటిన్నర కప్పులు; వెనీలా ఎసెన్స్– టీస్పూను; దాల్చినచెక్క పొడి – టేబుల్ స్పూను.

తయారీ: ● పెద్దగిన్నెలో మైదా, టార్టారిక్ యాసిడ్, వంటసోడా వేసి కలపాలి ● అన్నీ కలిసిన తరువాత బటర్, ఒకటింబావు కప్పుల పంచదార వేసి మెషిన్ మిక్సర్‌తో కలపాలి ● మిశ్రమం క్రీమ్‌లా మారిన తరువాత వెనీలా ఎసెన్స్ వేసి కలిపి రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి ● మిగిలిన పంచదారలో దాల్చినచెక్క పొడి వేసి బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి ● గంట తర్వాత రిఫ్రిజిరేటర్‌నుంచి తీసిన మిశ్రమాన్ని రెండు టేబుల్ స్పూన్ల చొప్పున తీసుకుని బాల్స్‌లా చేసి దాల్చినచెక్క పొడి అద్ది బేకింగ్ ట్రేలో పెట్టాలి ● కుకీస్ అన్నీ తయారయ్యాక.. బేకింగ్ ట్రేని 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద, ఇరవై నిమిషాలు బేక్ చేస్తే స్నీకర్ డూడుల్ కుకీస్ రెడీ.

ఇటాలియన్ పీచ్ కుకీస్



కావలసినవి: మైదా – మూడున్నర కప్పులు; వంటసోడా – టేబుల్ స్పూను; కోషర్ సాల్ట్ – పావు టీస్పూను; బటర్ – అరకప్పు; పంచదార – రెండు కప్పులు; గుడ్లు – రెండు కప్పులు; వెనీలా ఎసెన్స్ – రెండు టీస్పూన్లు; పాలు – కప్పు; ఎరుపు, పసుపు ఫుడ్ కలర్ – నాలుగు చుక్కలు (ఒక్కోటి రెండు చుక్కలు). పీచ్ బటర్ క్రీమ్: బటర్ – పావు కప్పు; వెనీలా ఎసెన్స్ – అర టీస్పూను; కోషర్ సాల్ట్ – చిటికెడు; పంచదార పొడి – కప్పు; పీచ్ ప్యూరీ – రెండు టేబుల్ స్పూన్లు.

తయారీ: ● ఒక గిన్నెలో వంటసోడా, ఉప్పు వేసి కలపాలి ● దీనిలో బటర్, కప్పు పంచదార వేసి క్రీమ్‌లా మారేంత వరకు హ్యాండ్ మిక్సర్‌తో కలపాలి. తరువాత క్రీమ్‌ను పక్కన పెట్టుకోవాలి ● మిక్సర్‌ను తక్కువ స్పీడ్‌లో పెట్టి గుడ్ల సొన, వెనీలా ఎసెన్స్ వేసి రెండు నిమిషాలు బీట్ చేసుకోవాలి ● తరువాత మైదా, బటర్ మిశ్రమం అరకప్పు పాలు పోసి అన్ని చక్కగా కలిసేంత వరకు బీట్ చేయాలి ● ఇప్పుడు ఈ మిశ్రమాన్ని స్కూప్ పరిమాణంలో తీసుకుని గుండ్రని బాల్స్‌లా చేసి పైన కొద్దిగా వత్తి పీచ్ ఫ్రూట్ ఆకారంలోకి తీసుకు రావాలి ● ఇలా అన్ని కుకీస్ రెడీ అయిన తరువాత అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేయాలి ● పీచ్ క్రీమ్‌కోసం తీసుకున్న బటర్, వెనీలా ఎసెన్స్, కోషర్ సాల్ట్ లనుగిన్నెలో వేసి హ్యాండ్ మిక్సర్‌తో కలపాలి ● ఇవన్నీ చక్కగా కలిపిన తరువాత మిక్సర్ స్పీడు తగ్గించి పంచదార పొడి, పీచ్ ప్యూరీవేసి మీడియం హై లో నిమిషం పాటు మిక్సర్‌తో కలపాలి ● మిగిలిన అరకప్పు పాలను రెండు సగాలుగా చేసి రెండు వేర్వేరు గిన్నెల్లో పోయాలి. ఒకదానిలో ఎరుపు, మరో దానిలో పసుపు ఫుడ్ కలర్ వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. మరోగిన్నెలో మిగిలిన పంచదారను పెట్టుకోవాలి ● కుకీస్ బేక్ అయిన తరువాత..వేడిగా ఉన్నప్పుడే కుకీస్ మధ్యలో చిన్న గాటు పెట్టి.. మధ్యలో పీచ్‌క్రీమ్‌ను వేసి శాండ్‌విచ్‌లా కొద్దిగా వత్తాలి ● ఇప్పుడు కుకీకి ఒకవైపు ఎరు రంగు కలిపిన పాలు, మరోవైపు పసుపు రంగు కలిపిన పాలు అద్దాలి. చివరిగా పంచదార అద్దితే ఇటాలియన్ పీచ్ కుకీస్ రెడీ.

గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్



కావలసినవి: వెనీలా కేక్ మిక్స్ – మూడు కప్పులు; నూనె – ముప్పావు కప్పు; గుడ్లు – రెండు; వెనీలా ఎసెన్స్ – అరటీస్పూను; గ్రీన్ ఫుడ్ కలర్ – టీస్పూను(జెల్); పంచదార పొడి – ముప్పావు కప్పు; హార్ట్ షేప్ క్యాండీస్ – గార్నిష్‌కు సరిపడా.

తయారీ: ● కేక్ మిక్స్,నూనె, గుడ్ల సొన, వెనీలా ఎసెన్స్‌ను, గ్రీన్‌ఫుడ్ కలర్‌ను ఒక గిన్నెలో వేసి ముద్దలా కలపాలి. తరువాత రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● ఇరవై నిమిషాల తరువాత పిండి ముద్దను బయటకు తీసి స్కూప్ పరిమాణంలో పిండిని తీసుకుని ఉండలు చేయాలి ● ఈ ఉండలను పంచదారపొడిలో ముంచి కోటింగ్‌లా అద్దాలి ● తరువాత ఉండలను బేకింగ్ ట్రేలో పెట్టి, కుకీ షేప్ వచ్చేలా వత్తుకోవాలి ● కుకీ మధ్యలో హార్ట్ ఆకారంలో ఉన్న క్యాండీని పెట్టి బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టాలి ● 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే గ్రీన్ కేక్ మిక్స్ కుకీస్ రెడీ.

సుగర్ కుకీస్




కావలసినవి: బటర్ – పావు కప్పు; క్రీమ్ చీజ్ – పావుకప్పు; పంచదార – ఒకటిన్నర కప్పులు; గుడ్లు – రెండు; వెనీలా ఎసెన్స్ – ఒకటిన్నర టీస్పూన్లు; బాదం ఎసెన్స్ – పావు టీస్పూను; మైదా – రెండున్నర కప్పులు; కార్న్‌స్టార్చ్ – టేబుల్ స్పూను; వంటసోడా – టీస్పూను; ఉప్పు – పావు టీస్పూను; ఎరుపు, పచ్చరంగు కలిపిన పంచదార –గార్నిష్‌కు సరిపడా.

తయారీ: ● ఒక పెద్దగిన్నెలో బటర్, క్రీమ్ చీజ్, పంచదార, గుడ్లు, వెనీలా, బాదం ఎసెన్స్ వేసి హ్యాండ్ మిక్సర్‌తో ఐదు నిమిషాలపాటు కలపాలి ● తరువాత మైదా, కార్న్ స్టార్చ్, వంటసోడా, ఉప్పు వేసి పిండి ముద్దలా కలపాలి ● ఈ పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి ● రెండు గంటల తరువాత తీసి చిన్నచిన్న ఉండలుగా చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి ● ఫోర్క్ సాయంతో ఉండపైన ఇంటూ ఆకారంలో ముద్ర పడేటట్లు వత్తాలి ● ఇలా అన్నిటినీ వత్తుకున్నాక ఎరుపు, పచ్చరంగు పంచదారను ఈ కుకీస్ పైన చల్లాలి ● ఇప్పుడు బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే సుగర్ కుకీస్ రెడీ.

మీ బద్ధకం అమ్మకు భారమే

చలికాలం



చలికాలం ముసుగు తన్ని పడుకుంటే
ఎంత బాగుణ్ణు.
బెడ్ దగ్గరకు పొగలు గక్కే టీ వస్తే
ఎంత బాగుణ్ణు.
టిఫిన్లూ, సూప్‌లు,
సాయంత్రం ఉడకబెట్టిన పల్లీలు...
ఎంత బాగుణ్ణు.
అన్నట్టు రగ్గులు, బొంతలు
భలే శుభ్రంగా, పొడిగా ఉండాలండోయ్.
చలికాలం ఎవరికీ పని చేయబుద్ధేయని కాలం.
కాని అమ్మకు తప్పుతుందా?
అమ్మ వెచ్చని రగ్గు కప్పుకుని టీవీ చూస్తూ
'టీ తెండి' అని అరిస్తే ఒకరోజైనా
ఇస్తారా ఎవరైనా?
చలికాలంలో ఇంటి సభ్యులు ఏం చేయాలి?

స్కూల్ టైమ్ మారదు. ఉదయం 8 లోపు బస్సొచ్చి ఆగుతుంది. పిల్లలకు బాక్స్ కట్టివ్వడమూ తప్పదు. ఏడున్నరకంతా కట్టాల్సిందే. టిఫిన్ తినిపించాల్సిందే. ఎంత చలి ఉన్నా, ఎంత మంచు కమ్ముకున్నా, ఎంత బద్ధకంగా ఉన్నా, ఎంత ముసుగుతన్ని నిద్రపోవాలని ఉన్నా అమ్మకు తప్పుతుందా? అమ్మ లేవకుండా ఉంటుందా? వంట గదిలో వెళ్లకుండా ఉంటుందా? నాన్న అర గంట లేటుగా లేవొచ్చు. వాకింగ్ ఎగ్గొట్టి అమ్మ ఇచ్చిన టీని చప్పరిస్తూ పేపర్‌ను చదువుతూ ఉండొచ్చు. కాని అమ్మ మాత్రం అదే వంట చేయాల్సిందే. రోజువారీ అంట్లు, బట్టల ఉతుకుడు చూడాల్సిందే. ఆమెకు ఇంట్లో నుంచి ఎలాంటి సాయం అందుతున్నదో ఆలోచించామా ఎప్పుడైనా?

బద్ధకమైన కాలం ఇది

చలికాలం బద్ధకం కాలం. తలుపులు కిటికీలు మూసుకుని అరచేతులు రుద్దుకుంటూ కూచోమని చెప్పే కాలం. బబ్బుంటే బాగుండు అనిపించే కాలం. అమ్మకు 'ఈ పూట ఎవరైనా వంట చేసి పెడితే బాగుండు' అనిపించినా అలా చేసేవారు ఎవరు? 'రోజూ వండుతున్నావ్ కదా ఇవాళ బజారు నుంచి వేడి ఇడ్లీ తెస్తానులే' అని బండి తాళం అందుకునే నాన్నలు ఎందరు? పాలల్లో కొన్ని చాకోస్ వేసివ్వు చాలు అనే పిల్లలు, బ్రెడ్ ఆమ్లేట్ చేసుకుని తింటాలే అనే భర్తలు ఉన్న ఇల్లు ఇల్లాలి శ్రమను గుర్తించే ఇల్లు. 'కాసేపు పడుకోలే' అని లేచి పేపర్లు లోపల పడేసి, పాలు ఫ్రిజ్‌లో పెట్టి, ఒక ప్యాకెట్ గిన్నెలో వేడి చేసి, కాఫీ కలిపి భార్యను లేపితే ఎంత బాగుంటుంది. మగవాళ్లు బట్టలు ఎలాగూ ఉతకరు. 'చెమ్మగా ఉన్నాయి' అని విసుక్కునే బదులు కనీసం ఎండ తగిలే తీగ దాకానో, డాబా మీదనో తీసుకెళ్లి ఆరేసే సాయం చేయరు. ఇలాంటి సమయంలో 'బట్టలు ఆరేయడం' అనే చిన్న పని కూడా చాలా పెద్ద సాయం కిందకు వస్తుంది.ఈ రోజుల్లో ప్రత్యామ్నాయ టిఫిన్లు, ఇన్‌స్టంట్ టిఫిన్లు ఎన్నో మార్కెట్‌లో ఉన్నాయి. యూట్యూబ్‌లో కొడితే వందలాది వీడియోలు ఉన్నాయి. తెచ్చిపెట్టే స్విగ్గి, జొమాటోలు ఉన్నాయి. ఈ శీతాకాలంలో ఉదయపు వంట చెర నుంచి అమ్మకు ఏ విధంగా ఉపశమనం ఇవ్వొచ్చో తప్పక ఆలోచించాలి.

అమ్మకు కావాలి వెచ్చని దుస్తులు

సాధారణంగా ఇళ్లల్లో నాన్నకు హాఫ్ స్వెటర్లు ఉంటాయి. ఎప్పుడూ వేసుకునే ఉంటాడు. అమ్మకు మాత్రం ఎందుకనో స్వెటర్ ఉండదు. కొని తేవాలని ఎవరికీ అనిపించదు. చాలా ఇళ్లల్లో అమ్మలు పాతబడిన స్వెటర్లతోనే తిరుగుతూ ఉంటారు ఈ సీజన్లలో. ఒక రంగురంగుల కొత్త స్వెటర్ కొనుక్కోవాలని వారికి ఉంటుంది. ఉద్యోగం చేస్తున్నా, గృహిణి అయినా తాను కొనుక్కునే చొరవకు ఎప్పుడూ అమ్మ దూరంగానే ఉంటుంది. స్వెటర్ లేకుండానే చలికాలం గడిపేస్తుంది. ఆమెకు స్వెటర్, సాక్సులు, స్కార్ఫ్‌లు కావాలి. ఉన్నాయా గమనించండి. ఆమె అడగదు. తెచ్చి పెట్టండి. శీతాకాలంలో స్త్రీలు తమ శరీరం గురించి ఆలోచన చేస్తారు. చర్మాన్ని, శిరోజాల్ని కాపాడుకోవడానికి వారికి కొన్ని వస్తువులు అవసరం. క్రీములు, నూనెలు, సబ్బులు... ఏర్పాటు చేయాలి. చర్మ సమస్యలు కొందరిలో రావచ్చు. వాటిని చిట్కాలతో సరిపుచ్చుతూ బాధ పడాల్సిన పని లేదు. వైద్యుల దగ్గరకు వెళ్లాలి. తీసుకువెళ్లాలి. ఇక ఇంట్లో గర్భిణీ స్త్రీలు ఉంటే చలికాలం మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. రోజువారీ చాకిరీ నుంచి దాదాపుగా తప్పించాలి.

ఇంట్లో పెద్దవారు ఉంటే?

అమ్మమ్మో, నానమ్మో ఇంట్లో ఉంటే వారి గురించి ఇల్లంతా మరింత శ్రద్ధ పెట్టాలి. మంచి షాల్, రగ్గు వారికి ఏర్పాటు చేయాలి. నేలకు పాదాలు తాకి జిల్లు మనకుండా ఇంట్లో తిరగడానికి మంచి స్లిప్పర్లు ఇవ్వాలి. స్లిప్పర్లలోనే తిరగమని చెప్పాలి. చలికి ఆకలి ఎక్కువ. పెద్దవారు పసిపిల్లల్లా మారి నోటికి హితంగా వేడివేడిగా అడుగుతారు. వారికి ఏదో ఒకటి చేసి పెట్టాలి. ఆ పనిలో కూడా అమ్మకు భర్త, పిల్లలు ఏదో ఒక మేరకు సాయం చేయాలి. వారికి వెచ్చని గది కేటాయించాలి. లేదా ఇంట్లోని వెచ్చని ప్రదేశమైనా.

శుభ్రత అందరిదీ

శీతాకాలం ఇల్లు మబ్బుగా ఉంటుంది. ఇటు పుల్ల అటు పెట్టబుద్ధి కాదు. కాని ప్రయత్నం చేసి ఇల్లు ప్రతి రోజూ సర్దుకునే పడుకోవాలి. హాల్లో బెడ్‌రూముల్లో కిచెన్‌లో కుటుంబ సభ్యులంతా నిద్రకు ముందు వీలైనంత శుభ్రంగా, సర్ది పడుకుంటే ఉదయాన్నే అమ్మ లేచినప్పుడు చిందరవందర లేకుండా పనిలో పడబుద్ధి అవుతుంది. పక్క బట్టలు మడవడం కూడా కొంతమంది చేయరు. అలాంటి వారిని తప్పక గాడిలో పెట్టాలి. చలికాలం అమ్మకి పని తేలిక చేద్దాం. చలికాలాన్ని ఎంజాయ్ చేసేలా చూద్దాం.

● ముగ్గు-ముచ్చట

ముగ్గులకు ఆహ్వానం



ధనుర్మాసం వచ్చిందంటే ఇంటిముంగిట తీర్చిదిద్దిన అందమైన రంగవల్లులు... ముచ్చటైన గొబ్బెమ్మలు... తెలుగింటి ఆడపడుచులందరూ తమకు వచ్చిన ముగ్గులను మరొకరితో పంచుకుంటూ... తెలియని వాటిని నేర్చుకుంటూ కనిపిస్తుంటారు. మరి మీరు కూడా ముగ్గులు బాగా వేస్తారా? అలా అయితే ముచ్చటైన మీ ముగ్గులను అందమైన రంగులతో కాగితం మీద పెట్టండి. చుక్కల వివరాలతో సహా వాటిని మాకు పంపండి. అందిన వాటిలో చక్కటి ముగ్గును మీ ఫొటోతో సహా మేము ప్రచురిస్తాం.

ముగ్గులు పంపవలసిన చిరునామా
ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ,
సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్,
హైదరాబాద్–34.
ఈ మెయిల్: muggulu.sakshi@gmail.com